## 9న కేడీసీలో జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, జనవరి 6 : హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈ నెల 9న హెచ్ సీఎల్ టెక్నాలజీస్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఇంటర్ విద్యాశాఖాధికారి ఏ గోపాల్ తెలిపారు. 2023-24లో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు, ప్రస్తుతం చివరి సంవత్సరం చదివే వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ, వొకేషనల్ కంప్యూటర్స్‌లో ఓవరాల్‌గా 75 శాతం, మ్యాథమెటిక్స్‌లో 60 శాతం మార్కులు పొందాలని సూచించారు. వివరాలకు 7569177071, 79818 34205 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## జిల్లా స్థాయి సాంకేతిక నిపుణుల సమావేశం

హనుమకొండ, జనవరి 6 : వచ్చే ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల ద్వారా ఇవ్వనున్న పంట రుణాలను నిర్దేశించుటకు హనుమకొండలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో జిల్లా స్థాయి సాంకేతిక నిపుణులు సమావేశం సోమవారం నిర్వహించారు. డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, హనుమకొండ, వరంగల్ జిల్లాల వ్యవసాయ అధికారులు అనురాధ, లక్ష్మీనారాయణ, ఉమ్మడి జిల్లాల ఎల్ఎండీలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీమతి మార్కల సుమ, తండ్రి లెంకల రాంరెడ్డి, భర్త మార్కల శ్రీనివాస్ రెడ్డి. ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ధాఖలు గల ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా రిజిస్టర్ రాటిఫికేషన్ దస్తావేజు నం. 1254/2016, తేది: 12-02-2016 అమ్మినవారు మార్కల రంగనాయకమ్మ కొన్నవారు లెంకల రాంరెడ్డి, ఇట్టి దస్తావేజులు పోయినవని తెలిపినారు. కావున ఇట్టి లావాదేవీలపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా ఈ దిగువ అడ్రస్‌కు తగిన ఆధారాలతో తెలియజేయగలరు. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని విశ్వసించబడును.

**షెడ్యూలు ఆస్తి :** హన్మకొండ జిల్లా, హన్మకొండ మండలం, సుబేదారి, పోస్టల్ కాలనీలోని ఇల్లు ఇంటి నం. 1-9-837/A, దీని యొక్క విస్తీర్ణం 118.67 చదరపు గజములు, దీని యొక్క ప్లాటు నం.14 (పార్టు), దీని యొక్క సర్వే నం. 478, 479, 481, 485 & 496 (Old) ఇందులకు **హద్దులు. తూర్పు:** ఇతరుల ప్లాటు, **పడమర:** 30 ఫీట్ల రోడ్డు, **ఉత్తరం:** ఇంటి నం. 1-9-837 యొక్క ఇల్లు పి. నితిన్, **దక్షిణం:** 40 ఫీట్ల రోడ్డు.

**సం/- బి.బి. ప్రసాద్, అడ్వకేట్**
1-7-840/206, లహరి భారతీ అపార్ట్‌మెంట్స్ హంటర్ రోడ్డు, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా
హన్మకొండ.సెల్: 9849558583

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అగు బైరోజు శివాణి, తండ్రి: వెంకటేశ్వర్లు, వయస్సు: 27 సం.లు, వృత్తి: ప్రవేట్ ఉద్యోగి, R/o: ఇంటి నెం. 2-9-150/ఎ, వికాస్‌నగర్, హనుమకొండ గారు, శ్రీమతి ఆడెపు అనిత, భర్త: గణేష్, వయస్సు: 38 సం.లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 2-9-889, ఎన్.జి.ఓస్.కాలనీ, హనుమకొండ సిటి/జిల్లా, గారి నుండి హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉనికిచెర్ల రెవెన్యూ గ్రామంలోని ఖాళీ నివాస స్థలము, ప్లాట్ నెం.5 (పార్టు), సర్వే నెం.142/ఆ1 విస్తీర్ణం: 200 చ.గజాలు (లేదా) 167.22 చ.మీటర్ల స్థలమును కొనుగోలు చేసుకొని బయనాగా కొంత మొత్తము రూపాయలు చెల్లించడమైనది. ఈ ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో ఈ రోజు నుండి (7)రోజులలోపు ఈ క్రింద తెల్పిన చిరునామకు వ్రాతపూర్వకంగా తగు ఋజువు పత్రాలతో తెలియజేయగలరు. లేనిపక్షంలో నా క్లయింటు స్థలమునకు ఏలాంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు లేవని భావించి రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు. కావున గడువు తరువాత వచ్చు అభ్యంతరాలను ఆక్షేపణలు పరిగణలోకి తీసుకొనబడవని తెలియజేయడమైనది.

**షెడ్యూలు ఆస్తి :** హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉనికిచెర్లరెవెన్యూ గ్రామంలోని ఖాళీ నివాస -ము, ప్లాట్ నెం.5 (పార్టు), సర్వే నెం.142/ఆ1) విస్తీర్ణం: 200 చ.గజాలు (లేదా) 187.22 చ. మీటర్ల స్థలముకు ఈ క్రింది హద్దులు కలవు. తూర్పు: 8 30 ఫీట్ల రోడ్డు, పడమర : ఆలుబి ప్రగతి గారి వ్యవసాయ భూమి, ఉత్తరము : ప్లాట్ నెం.5 (పార్టు), దక్షిణము : యం. సమ్మయ్య గారి ప్లాట్ నెం.6.
( ఇట్టి ప్రకటన నా క్లయింట్లు కోరిక మేరకు ఇవ్వడమైనది )

సం/- **జి. గణేష్** అడ్వకేట్,
ఇంటి నెం.1-7-1720/1, శ్రీనివాస నగర్, బాలసముద్రం, హనుమకొండ. సెల్: 9849143877.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED TELECALLERS**

jobs Apply Now!

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

శాయంపేట : బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఎల్కతుర్తి : తహసీల్దార్ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు


భీమదేవరపల్లి: తహసీల్దార్ కార్యాలయం వద్ద..

# కాంగ్రెస్ మోసంపై వెల్లువెత్తిన నిరసనలు

- రైతులకు పూర్తి స్థాయిలో భరోసా ఇవ్వాలి
- భారత రాష్ట్ర జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

హనుమకొండ/కాజీపేట/శాయంపేట/ఎల్కతుర్తి/భీమదేవరపల్లి/వేలేరు, జనవరి 6: రైతు భరోసాపై కాంగ్రెస్ చేసిన మోసానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు ఊరూరా ఆందోళనలు చేశారు. పలు చోట్ల పోలీసులు వారిని అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు భరోసా కల్పించాలని భారత రాష్ట్ర జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. బాలసముద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల అరెస్ట్ నేపథ్యంలో అక్కడికి చేరుకున్న ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. పార్టీ ఆఫీసులోనే నిర్బంధించారు. దీంతో పోలీసులకు విజయ్‌భాస్కర్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు చేయమని ప్రశ్నిస్తే అక్రమ అరెస్ట్‌లు ఏంటని నిలదీశారు. ప్రజా పాలన అని కాంగ్రెస్ నియంతృత్వ పాలనను కొనసాగిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేసే వరకూ ప్రజల తరపున పోరాడుతామన్నారు. ఆయన వెంట మధు, నవీన్, కిశోర్, ఉదిత్, జేకే, స్నేహిత్, రాజు, సోను, చంద్రమౌళి గౌడ్, చిన్నా, వేణు, రవి ఉన్నారు. అలాగే, ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ నేతలు, విద్యార్థి సంఘం నాయకులు ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించుకొని అరెస్టు చేసి, కేయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరిలో జోరిక రమేశ్, వీరేందర్, రామ్మూర్తి, వెంకన్న ఉన్నారు. కాజీపేట డీమార్టు సమీపంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వచ్చి దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. దాదాపు అరగంట వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేష్, పడిదల శేఖర్, బండి రాంచందర్‌ను అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు గబ్బెట శ్రీనివాస్, ఎండీ అజ్జల్, సోనీ, హుస్సేన్, నయూం జుబేర్, సుంచు రఘురాం, బరిగెల వినయ్, కొండ్ర శంకర్, మాచర్ల ప్రభాకర్, సిరిపాక కుమారస్వామి, శ్రీకాంత్, మాతంగి మోహన్, రాబర్టు, గొర్రె సంతు, మంద శ్రీనివాస్, అబ్దుల్ రహమాన్, బోడ్డు శ్రీను పాల్గొన్నారు. శాయంపేట బస్టాండ్ సెంటర్‌లో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లతాలక్ష్మారెడ్డి, యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్, దాసి శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, లావుడ్యా రవీందర్, చిలుకయ్య, బీఆర్ఎస్వీ నేత కొముల శివ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఎంపీటీసీలు మేకల శ్రీను, విజయ్, మొహిబుద్దిన్, మాజీ సర్పంచ్‌లు అరకిల్ల ప్రసాద్, సంజీవరావు, దుంపల మహేందర్ రెడ్డి, వలపదాస్ చంద్రమౌళి , శ్రీనివాస రావు, కర్రు ఆదిరెడ్డి, గంటా శ్యాంసుందర్‌రెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, సావుల కిష్టయ్య, కరుణ్ బాబు, నిమ్మల మహేందర్, కొమ్ముల రాకేశ్, కోల మచ్చయ్య, మోతే సమ్మయ్య, అరకిల్ల వెంకట్, శంకర్, అట్ల తిరుపతి, సంజీవరావు, రియాజ్, పోతుగంటి సుభాష్, కూతాటి రమేశ్, మహేందర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఐ సదానందానికి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు ఎల్తూరి స్వామి, తంగెడ నగేశ్, తంగెడ మహేందర్, కడారి రాజు, గొల్లె మహేందర్, గుండా ప్రతాప్‌రెడ్డి, చెవుల కొమురయ్య, వెంకటేష్‌యాదవ్, రాజేశ్వర్‌రావు, సాంబమూర్తి, ఎర్రబెల్లి సంపత్‌రావు, దూలం సుధాకర్, రవీందర్‌రెడ్డి, బాపురావు, కుమారస్వామి, తక్కళ్లపల్లి స్వామిరావు, కోరె రాజుకుమార్, గుండేటి సతీశ్, ఎండీ మదార్, చిట్టి గౌడ్, ఉట్కూరి కార్తీక్, కృష్ణసాయి, సుర సాంబరాజు, భాగ్య పాల్గొన్నారు. భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, నాయకులు వంగ రవి, దార్న శ్రీనివాస్, శనిగరం సదానందం, కండె సుధాకర్, కోండ్ర రజనాచారి, శ్రీనివాస్, ఎదులాపురం మొగిళి, గుడికందుల రాజు పాల్గొన్నారు. వేలేరులో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. పార్టీ మండల ఇన్‌చార్జి భూపతిరాజ్, మాజీ జడ్పీటీసీ సరితారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, నాయకులు జానీ, కల్యాణ్, కిరణ్, వీరయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆఫీస్ గేటుకు తాళం వేయడంతో పోలీసులతో మాట్లాడుతున్న విజయ్‌భాస్కర్

సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ధర్మసాగర్ : నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు

వేలేరు : నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాజీపేట : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో బీఆర్ఎస్ శ్రేణులు

## గొడవ ఆపేందుకు వెళ్లి..

### ఘర్షణలో కింద పడిన ఆటోడ్రైవర్.. చికిత్స పొందుతూ మృతి

బూర రాజు (ఫైల్)

ఎల్కతుర్తి, జనవరి 6 : రోడ్డుపై గొడవ పడుతున్న ఇరువర్గాలను శాంతింప జేసే ప్రయత్నంలో తీవ్ర గాయాలపాలైన ఆటోడ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. సూరారం గ్రామానికి చెందిన సింగనబోయిన ఐలయ్య గత నెల 28న బైక్‌పై ధర్మసాగర్ మండలానికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో సోమదేవరపల్లికి రాగానే ఇదే గ్రామానికి చెందిన పాలకుర్తి వినోద్, గడ్డం రఘు కారులో వస్తుండగా వారి వాహనానికి బైక్ స్వల్పంగా తాకింది. అయినా బైక్ ఆపకుండా ఐలయ్య వెళ్తుండడంతో కారులో అతడి వెంబడించి దామెర శివారులో పట్టుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ జరుగుతుండగా ఎల్కతుర్తి నుంచి సోమదేవరపల్లికి తన ఆటోలో వెళ్తున్న బూర రాజు(40) వీరిని చూసి గొడవ పడుతున్న వారు తమ ఊరి వారే కావడంతో అక్కడికి వెళ్లాడు. ఇరువర్గాలను శాంతింపజేసేందుకు రాజు ప్రయత్నించాడు. ఈ క్రమంలో రాజును ఐలయ్య నెట్టి వేయడంతో రోడ్డుపై పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం వరంగల్‌కు తీసుకెళ్లగా, వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించారు. ఇరువురి ఫిర్యాదులు స్వీకరించిన ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్ ఘటన స్థలాన్ని పరిశీలించి ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. కాగా, హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న రాజు పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య జ్యోతితో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఏదేమైనా గొడవ సద్దుమణిగించేందుకు వెళ్లి ఇలా మృత్యువాత పడడంతో రాజు కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కాజీపేట, జనవరి 6 : కాజీపేటలో రోడ్డు పక్కన అనారోగ్యంతో పడిపోయి ఉన్న వృద్ధురాలిని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన సోమవారం జరిగింది. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని నిట్ సమీపంలో రోడ్డుపై గత నెల 8న నెక్కొండకు చెందిన బదావత్ సోన(70) అస్వస్థతతో పడిపోయింది. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఆమెను ఎంజీఎం దవాఖానకు తరలించారు. అప్పటి నుంచి ఆ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం దవాఖానలోనే మృతి చెందింది. ఆమె వెంట ఎవరూ లేకపోవడంతో అడ్రస్ పూర్తిగా తెలియలేదని, అందుకే మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు సీఐ తెలిపారు. ఎవరైన సంబంధికులు ఉంటే కాజీపేట పోలీస్ స్టేషన్ లేదా 8712685008 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## జాతీయ జెండాకు అవమానం

కార్యాలయం ఆవరణలో చెత్తలో పడేసి ఉన్న జాతీయ జెండాలు

ఎల్కతుర్తి, జనవరి 6 : జాతీయ జెండాకు అవమానం జరిగింది. ఇది ఎక్కడో కాదు.. సాక్షాత్తు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోనే కావడం విశేషం. ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని చెట్ల పొదల్లో కొన్ని జాతీయ జెండాలను పడేసి ఉండడం చర్చనీయాంశమైంది. జెండా గౌరవాన్ని కాపాడాల్సిన అధికారులే ఇలా ఇష్టమొచ్చినట్లు పడేయడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జెండాలను ఇలా పడేయడం అగౌరవపర్చడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పడేసిన ఈ జెండాలు ఎక్కడిని నుంచి వచ్చాయి? అధికారులే ఇలా వేశారా? లేక మరెవరైనా పడేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న బొలెరో

మడికొండ, జనవరి 6 : మడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో ట్రాక్టర్‌ను బొలెరో వాహనం ఢీకొట్టింది. మడికొండ శివారులో ప్రధాన రహదారిపై ట్రాక్టర్ రాంగ్ రూట్‌లో వచ్చి ఐటీ పార్కు వైపు వెళ్తుండగా స్టేషన్ ఘన్‌పూర్ వైపు నుంచి వస్తున్న బొలెరో ట్రక్కు ఆ ట్రాక్టర్‌ను ఢీకొంది. దీంతో ట్రాక్టర్ డబ్బా బోల్తా పడగా ట్రక్కు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రోడ్డుపై ఉన్న ట్రాక్టర్, టక్కును తొలగించారు.

# ఉమ్మడి వరంగల్ అభివృద్ధికి కృషి

- 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు
- 31లోగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ, జనవరి 6 : ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితర అధికారులతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళీ చెరువు పూడికతీత, అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధికి సీఎం ప్రణాళికలు రూపొందించారన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 31లోగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. 26వ తేదీ నుంచి రైతులకు ఎకరాకు రూ. 12వేలు రైతు భరోసా ఇస్తామన్నారు. భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. 26 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా టూరిజం, హెరిటేజ్ ఆధ్వర్యంలో కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు.

**హనుమకొండలో ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం**

హనుమకొండ చౌరస్తా : వరంగల్ రీజియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను హయగ్రీవాచారి మైదానంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆర్టీసీని లాభాలబాటలోకి తీసుకువచ్చామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీలో కారుణ్య నియామకాల కింద కొత్తగా 3 వేల మందిని నియమించనున్నట్లు చెప్పారు. నూతనంగా 1000 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసినట్లు చెప్పారు. మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్‌కు కేటాయించినట్లు చెప్పారు. సంక్రాంతి వరకు మరో 30 బస్సులు వస్తాయన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని కోట్లాది మంది మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన అనంతరం బస్సులో హనుమకొండ అశోక కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు బస్సులో బయలుదేరి వెళ్లారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్మించనున్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్కును మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రోడ్డు భద్రతపై విద్యార్థుల ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ అశ్వినీతానాజీ వాకడే డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ కరీంనగర్ ఈడీ ఖుర్షేషఖాన్, రీజినల్ మేనేజర్ డీ విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కే భానుకిరణ్, జీ మాధవ రావు, ఈఈ జే భాస్కర్ పాల్గొన్నారు. కాగా, ఎక్స్‌ప్రెస్ ఎలక్ట్రిక్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్ఎం డీ విజయభాను తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు హనుమకొండ నుంచి ఉప్పల్ క్రాస్‌రోడ్, కరీంనగర్, నిజామాబాద్ రూట్లలో బస్సులు నడుస్తాయని, వీటిలో మహాలక్ష్మీ పథకం వర్తిస్తుందని వివరించారు.

## పోలీసులపై ఎమ్మెల్యే అనుచరుడి రుబాబు

పోలీసును నెట్టివేస్తున్న కాంగ్రెస్ నాయకుడు

సుబేదారి, జనవరి 6 : బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులపై ఎమ్మెల్యే అనుచరుడు రుబాబు ప్రదర్శించి, పరువు తీసుకున్నాడు. ఈ ఘటన బాలసముద్రం హయగ్రీవాచారి మైదానంలో సోమవారం మంత్రుల అధికారిక కార్యక్రమంలో జరిగింది. ముగ్గురు మంత్రులు కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశ వేదిక ముందు బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అనుచరుడు రాహుల్‌రెడ్డి జరగండి అని నెట్టివేశాడు. దీంతో పోలీసులు 'అసలు మీరు ఎవరు డ్యూటీలో ఉన్న మమ్ముల్ని అనడానికి' అని గట్టిగా ప్రశ్నించి, అక్కడి నుంచి పంపించారు. కాగా, సదరు కాంగ్రెస్ నేత అతిగా వ్యవహరించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. అధికారిక కార్యక్రమాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా వ్యవహరిస్తారా? అని అక్కడున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, పోలీసులు మండిపడ్డారు.

## మర్రిపెల్లిగూడెం శివారులో మహిళ అవశేషాలు

మహిళ అవశేషాలను పరిశీలిస్తున్న కాజీపేట ఏసీపీ తిరుమల్

కమలాపూర్, జనవరి 6 : మండలంలోని మర్రిపెల్లిగూడెం శివారులో గుర్తుతెలియని మహిళ అవశేషాలు(ఆస్థికలు) సోమవారం కనిపించాయి. కమలాపూర్-జమ్మికుంట రహదారి పక్కన ఏలిమి ఐలయ్య వ్యవసాయ భూమి వద్ద మహిళ మృతదేహం ఉందని సమాచారం వచ్చినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. ఘటనా స్థలంలో పుర్రె, నల్లని జుట్టు, ఎముకలు, లేత పసుపు రంగు చీర, ఆకుపచ్చ రంగు జాకెట్, నీలం రంగు లంగా ఉందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి మారుపాక శరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. కాగా, ఘటన స్థలాన్ని కాజీపేట ఏసీపీ తిరుమల్ సందర్శించి మహిళ అస్థికలను పరిశీలించారు. మహిళ మృతదేహం ఇక్కడికి ఎలా వచ్చింది? ఆమెది హత్యా? ఆత్మహత్య? అనేది పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. మహిళ అస్థికలతో కూడిన మృతదేహం బయట పడటంతో మర్రిపెల్లిగూడెం, వంగపల్లి, మర్రిపెల్లి గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. అస్థికలు బయట పడే వరకూ ఎవరికీ తెలియకపోవడం గమనార్హం.

## కలెక్టరేట్ ఎదుట హమాలీల ధర్నా

హనుమకొండ/పరకాల, జనవరి 6 : పెరిగిన రేట్ల ఒప్పందం జీవోను అమలు చేసి సమస్యలను పరిష్కరించాలని సివిల్ సప్లయ్ హమాలీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏఐటీయూసీ